సాక్షి

# బెలారుస్‌లో ఉత్తమ వైద్య విద్య



బంజారాహిల్స్: బెలారుస్ దేశంలోని వైద్య కళాశాలల్లో పూర్తి భద్రత, ఉత్తమ ప్రమాణాలతో వైద్య విద్య లభిస్తోందని బెలారుస్ ఎంబసీ ఫస్ట్ సెక్రటరీ సెర్గి ట్రొట్యుక్స్, మెడికో అబ్రాడ్ మేనేజింగ్ పార్ట్‌నర్ వి. రాజారావులు అన్నారు. శనివారం బంజారాహిల్స్‌లోని ఫార్చ్యున్ వల్లభ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మెడికో అబ్రాడ్ సంస్థ 13 సంవత్సరాలుగా ప్రతి మధ్య తరగతి కుటుంబంలో ఒక డాక్టర్ కావాలన్న లక్ష్యంతో విదేశాల్లో వైద్య విద్యాభ్యాసాన్ని ప్రోత్సహిస్తూ వందలాది మంది విద్యార్థులు డాక్టర్ కావాలన్న ఆశయానికి వారధిగా నిలబడిందన్నారు. ఎంట్రన్స్,డొనేషన్ లేని విదేశీ వైద్య విద్య, మన ఎంసీఐ ఆమోదం ఉండటంతో ఈ విద్య ప్రాచుర్యం పొందుతున్నదని చెప్పారు.